ప్రజాశక్తి

శనివారం 7 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

డెల్టాలో ముందస్తు సాగు సాధ్యమేనా?

పట్టిసీమ నుంచి నీటి విడుదలకు సిఎం ఆదేశం - తేదీ ఖరారు కాలేదంటున్న అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా డెల్టాలో ముందస్తు సాగుకు రైతులను చైతన్యపర్చాలని తద్వారా తుపాన్ల నుంచి పైర్లను కాపాడవచ్చునని సిఎం చంద్రబాబు శుక్రవారం జలవనరులశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలో జరిగిన జలవనరుల శాఖ సమావేశంలో కృష్ణా డెల్టాలో ముందస్తు సాగుకు వెంటనే నీటి విడుదల చేయాలన్నారు. ఈ మేరకు గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా నీటి విడుదలకు అధికారులకు అనుమతిచ్చారు. అయితే కొన్నేళ్లుగా కృష్ణా డెల్టాలో సెప్టెంబరు 20 వరకు రకు వరినాట్లు వేయడం ఆనవాయితీ వస్తోంది. 2016 నుంచి 2019 మధ్య కాలంలో పట్టిసీమ నుంచి కృష్ణాడెల్టాకు నీటిని విడుదల చేశారు. అయినా రైతులు ముందస్తు సాగుకు మొగ్గుచూపలేదు. జులై చివరి వారంలో కొంత మంది వెదపద్ధతిలోసాగు ప్రారంభించినా సెప్టెంబరు 20 వరకు నాట్లు ప్రక్రియ కొనసాగించారు. అయితే 2019 నుంచి 2024 వరకు పట్టిసీమ నుంచి డెల్టాకు నీటిని పెద్దగా వినియోగించలేదు. నాలుగేళ్లపాటు కృష్ణా నదికి వరదలు రావడం వల్ల పట్టిసీమ నీటిని వినియోగించకుండానే గత ప్రభుత్వం

సరిపెట్టింది. పట్టిసీమ ఎత్తిపోతలను టిడిపి ప్రభుత్వం ప్రారంభించినందున వైసిపి ప్రభుత్వం కృష్ణా డెల్టాకు గోదావరి నీటిని తీసుకురావడానికి ఏమాత్రం మొగ్గుచూపలేదు. 2023లో నీటి ఎద్దడి ఏర్పడినా పట్టిసీమ నీటిని అరకొరగానే విడుదల చేశారు.

ఈ నేపథ్యంలో గతేడాది ఖరీఫ్ తొలి దశలోనే పట్టిసీమ నీటిని విడుదల చేశారు. గత ఏడాది ఆగస్టు 31న కోస్తా ప్రాంతంలో అతి భారీ వర్షాల వల్ల కృష్ణా డెల్టా పరిధిలో 1.62 లక్షల ఎకరాలను సాగు చేయగా దాదాపు 32 వేల ఎకరాలు వరి పైరు నీట మునిగి రైతులకు భారీ నష్టం జరిగింది. అయితే గోదావరి డెల్టాకు, కృష్ణా డెల్టాకు చాలా తేడా ఉంది. గోదావరి డెల్టాలో 90 నుంచి 120 రోజుల కాలపరిమితిలో ఉండే వరిని సాగు చేస్తారు. గోదావరిలో రెండు పంటలు సార్వా, దాళ్వాగా పండిస్తారు. కృష్ణా పశ్చిమ డెల్టా అంటే గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో ఖరీఫ్‌లో వరి సాగు చేస్తారు. రబీలో వరి సాగు దాదాపుగా ఉండదు. బోర్ల సదుపాయం ఉన్న వారు మాత్రమే రబీలో వరి సాగు చేస్తారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో 150నుంచి 180 రోజులకు కోతలు కోసే మేలు రకమైన వరి సాగును చేస్తారు. అందువల్ల జులైలోనే వరి నాట్లు వేస్తే నవంబరు కల్లా కోతలు కోయాల్సి ఉంటుంది. అక్టోబరు నుంచి డిసెంబరు రెండో వారం మధ్య భారీ తుపాన్లు వచ్చే అవకాశం ఉన్నందున డెల్టా రైతులు డిసెంబరు చివరి వారం లేదా జనవరి సంక్రాంతి పండక్కి వరి కోతలు వచ్చేలా సాగు చేస్తుంటారు.

ఈ పరిస్థితుల్లో సిఎం చంద్రబాబు ఎప్పటి మాదిరిగానే ముందస్తు సాగుకు రైతులను ప్రోత్సహించాలని సూచించినా రైతులు ఆ దిశగా అడుగులు వేసే పరిస్థితి కన్పించడం లేదు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జులై 20 నుంచి సెప్టెంబరు 20 వరకు వరి సాగుకు మొగ్గుచూపే కృష్ణా ▶ 2లో

పల్నాడులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, డిఇఒ చంద్రకళ

డిఎస్‌సి పరీక్షలు తొలిరోజు ప్రశాంతం

బదిలీల బిజీలో పరీక్షల తీరును పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి, పల్నాడు జిల్లా

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 14 కేంద్రాల్లో డిఎస్‌సి పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఒక్కో కేంద్రంలో ఉదయం 100 మందికి, మధ్యాహ్నం 100 మందికి పరీక్ష నిర్వహించారు. జిల్లా మొత్తం మీద 25,067 మంది అభ్యర్థులు 43,570 దరఖాస్తులు చేశారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా మూడు పరీక్షలకు దరఖాస్తు చేశారు. డిఎస్‌సి నోటిఫికేషన్‌లో పొందుపర్చిన 1,143 పోస్టులకు 25,067 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అయితే ఒక్కో అభ్యర్థి సగటున రెండు దరఖాస్తులు చేశారు. తొలిరోజు అపశృతులేమీ లేవని అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో మొత్తం 8 కేంద్రాల్లో తొలి రోజు 1200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 1078 మంది హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. మధ్యాహ్నం మూడు కేంద్రాల్లో 567 మంది హాజరు కావాల్సి ఉండగా 438 మంది హాజరయ్యారు. పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో మరో ఆరు కేంద్రాలకు గాను 90 శాతం హాజరైనట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ పరీక్షలను జిల్లా అధికారులు సీరియస్‌గా తీసుకోలేదు. గుంటూరు ఇన్‌ఛార్జి కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు కనీస పరిశీలన కూడా చేయలేదనే విమర్శలు వచ్చాయి. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని విద్యాశాఖ కమిషనర్ ఆదేశించడంతో బదిలీల బిజీలో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు డిఎస్‌సి పరీక్షలను పట్టించుకోలేదని నిరుద్యోగ వర్గాలు విమర్శించాయి. ఇదిలా ఉండగా డిఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ▶ 2లో

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

8 గంటల పనిని 10 గంటలకు పెంచడం దారుణం

- కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి
- గుంటూరులో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికుల్ని ఆధునిక బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక చట్టాల్లో మార్పులు చేసిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ విమర్శించారు. పనిగంటలు పెంపు, ఇతర కార్మిక చట్టాల సవరణలను నిరశిస్తూ స్థానిక శంకర్ విలాస్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. యూనియన్ గుంటూరు నగర పశ్చిమ కమిటి ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 15 ఏళ్లుగా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు వేతనాలు సవరించలేదదన్నారు. కార్మిక సంక్షేమ బోర్డుకు ఛైర్మన్, కమిటీ సభ్యులను నియమించటంలో విఫలమైన ప్రభుత్వం 8 గంటల పనివిధానాన్ని 10 గంటలకు పెంచటం, మహిళా కార్మికులతో రాత్రి వేళ పనిచేయించటం, ఓవర్ టైమ్‌ను పెంచుతూ పారిశ్రామిక చట్టాల్లో మార్పు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విధానాన్ని బట్టి ప్రభుత్వం కార్మికుల పక్షమా.. లేక పెట్టుబడిదారుల ▶ 2లో

రోడ్డు నిర్మాణానికి ఇప్పుడైతే ఇళ్లు ఇచ్చేదిలేదు

మందడం గ్రామ సభలో స్పష్టం చేసిన బాధితులు

ప్రజాశక్తి - తుళ్లూరు

'రాజధాని నిర్మాణానికి భూములిస్తే ఇంత వరకు ప్లాట్లను అభివృద్ధి చేయలేదు. గ్రామ కంఠాల సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పుడు వచ్చి రోడ్డు నిర్మాణం కోసం ఇళ్లను తొలగిస్తామని మెడపై కత్తి పెడుతున్నారు. ముందు చెప్పిన ప్రకారం రోడ్లు, ప్లాట్ల అభివృద్ధి చేసి ఇళ్ల జోలికి రండి..' అని అధికారులకు మందడం గ్రామస్తులు స్పష్టం చేశారు. రాజధాని అమరావతి పరుధిలోని తుళ్లూరు మండలం మందడంలో సిఆర్‌డిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వర్ణమేరీ ఆధ్వర్యంలో ▶ 2లో

ఎన్8 రోడ్డు గురించి డ్రోన్ వీడియోను సభలో ప్రదర్శిస్తున్న అధికారులు

ఉచితంగా కరోనా పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ప్రజా సమస్యలపై సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ శుక్రవారం ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో మాట్లాడుతూ కరోనా మళ్లీ విస్తరిస్తున్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. కరోనా పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్టు తెలిపారు. జనరల్ మెడిసిన్ ఫ్యాకల్టీ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కరోనా దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు.

మహాసభల ప్రారంభ సూచికంగా సిఐటియు జెండాను ఎగురవేస్తున్న గట్టు వెంకన్న

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర మహాసభలో కెఎస్ లక్ష్మణరావు
- నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ బందగీ సాహెబ్, కె.ఉమామహేశ్వరరావు ఎన్నిక

వార్త మెయిన్‌లో

నాగార్జున కొండ చరిత్రను తెలిపేలా క్యూ ఆర్ కోడ్ బోర్డులు

ప్రజాశక్తి - విజయపురి సౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో కొండ చరిత్ర తెలిపేలా అధికారులు శుక్రవారం క్యూ ఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశారు. పురావస్తు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాగార్జునకొండ కన్జర్వేటివ్ అసిస్టెంట్ యు.వెంకటయ్య ఆధ్వర్యంలో స్థానిక లాంచీ స్టేషన్, నాగార్జున కొండలో క్యూ ఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశారు. నాగార్జున కొండలోని మాన్యుమెంట్స్‌లో చారిత్రక కట్టడాల గురించి క్యూఆర్ కోడ్‌లో వివరాలను పొందుపరిచినట్టు వెంకటయ్య చెప్పారు.

డెల్టాలో ముందస్తు సాగు సాధ్యమేనా?

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ డెల్టా రైతులు ఈ ఏడాది పట్టిసీమ ద్వారా వచ్చే గోదావరి జలాలు ఏ విధంగా ఉపయోగించుకుంటారన్నదీ చర్చనీయాంశంగా మారింది. మరోవైపు గత నెల చివరి వారంలో వర్షాలు కురిసినా ఈ నెల గడచిన వారం రోజుల్లో వర్షాలు కనుమరుగయ్యాయి. మళ్లీ వేడిగాలులు ప్రారంభం అయ్యాయి. నైరుతీ రుతు పవనాలు ముందస్తుగా వచ్చాయని ఆశ పడ్డ రైతులకు నిరాశ మిగిలింది. ఖరీఫ్‌లో వరికి ముందు తక్కువ కాలంలో దిగుబడి వచ్చే మినుము, పెసర, పిల్లిపెసర, ఇతర భూసారానికి పనికి వచ్చే పంటలు వేయడానికి కూడా రైతులు ముందుకు వచ్చినా మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆచితూచి అడుగు వేస్తున్నారు.

డిఎస్‌సి పరీక్షలు తొలిరోజు ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన అభ్యర్థులకు అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఇబ్బందేమీ కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉండి, అవసరమైన వారికి మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని వైద్య శిబిరం సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట డిఇఒ ఎల్.చంద్రకళ, ఇతర అధికారులు ఉన్నారు.

అడిగిన అందరి జవాబు పత్రాలనూ రీవాల్యుయేషన్ చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పదో తరగతిలో ఫెయిల్ అయిన వారు రీ వెరిఫికేషన్‌కు పెట్టుకుంటే వారికి ఏకంగా 90 మార్కులు రావడం జవాబు పత్రాల మూల్యాంకనంలో బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని వైసిపి విద్యార్థి విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.ఆకాష్ అన్నారు. ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని కోరుతూ జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళకు నరసరావుపేటలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకాష్ మాట్లాడుతూ తుది ఫలితాలు వచ్చేంతవరకు 10వ తరగతి ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్ని రోజుల పాటు నిలిపేయాలని, తప్పులకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరగా ఫలితాలు వెల్లడి చేయాలన్న అత్యుత్సాహంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ఆదేశాలకు వేలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం తగదన్నారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి బి.కళ్యాణ్, బంటి, శివకోటి పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు నూతన పాలకవర్గాల బాధ్యతల స్వీకారం

మొండితోక రాణి రామారావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులకు మెరుగైన సేవలు అందించి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవికి వన్నె తేవాలని రొంపిచర్ల మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ మొండితోక రాణి రామారావుకు ఎమ్మెల్యే సూచించారు. రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్‌గా మొండితోక రాణి రామారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టగా వారిని ఎమ్మెల్యే అభినందించి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విశిష్టమైన సేవలు అందిస్తుందన్నారు. పంటలకు మద్దతు ధరలు కల్పిస్తోందన్నారు. యార్డుల ద్వారా రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. నూతన పాలవర్గం రైతులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జి.కోటేశ్వరరావు, మాజీ ఎంపిపి మొండితోక రామారావు, టిడిపి నాయకులు పి.రామిరెడ్డి, కె.బ్రహ్మయ్య, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.నాగిరెడ్డి, జి.సురేష్, నాయకులు ఎన్.శ్రీనివాసరావు, పి.సుబ్బారావు పాల్గొన్నారు.

నరసరావుపేట మార్కెట్ యార్డు పాలకవర్గంతో వేదికపై ఎమ్మెల్యే

నరసరావుపేటలో వ్యవసాయ రంగాన్ని పరిపుష్టి చేసేందుకు, రైతులకు మేలు కలిగేలా ఎఎంసి పాలకవర్గం చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణస్వీకారం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించి గౌరవిస్తామన్నారు. ప్రస్తుత ఛైర్మన్ శ్రీనివాసరావు విద్యార్థి దశ నుంచే టిడిపిలో చురుకుగా పనిచేశానన్నారు. మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ మార్జెట్ యార్డ్ కమిటీకి విశేషమైన చరిత్ర ఉందని, అత్యధిక మంది టిడిపి నాయకులే ఛైర్మన్‌లుగా పని చేశారని చెప్పారు. అనంతరం ఎఎంసి ఛైర్మన్‌గా శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్‌గా ఆంజనేయులుతో పాటు మరో 13 మంది డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారా 61 మంది రైతులకు రాయితీపై తైవాన్ స్ప్రేయర్లు, వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ ఛైర్మన్ జి.కోటేశ్వరరావు, టిడిపి శ్రేణులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారు

ప్రజాశక్తి-ఈపూరు : విపత్కర పరిస్థితుల్లో రక్తందానం చేసి ఆపన్నహస్తం అందించేవారు ప్రాణదాతలుగా నిలుస్తారని పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఉత్తర్వుల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ వారు రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేయగా కార్యక్రమాన్ని ఎంపీడీవో కె.ప్రభాకరరావు ప్రారంభించారు. శిబిరంలో ఏడుగురు రక్తాన్ని దానం చేశారు. అనంతం రక్త దాతలకు రెడ్‌క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లను అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఎం.వి శరత్‌బాబు, డిప్యూటీ ఎంపిడిఒ ఎన్.రత్నం, ఆర్ఐ రామారావు, సర్పంచ్‌లు పి.చెంచయ్య, జి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఆర్.జగ్గారావు, ఎ.కోటేశ్వరరావు, టి.బాలయ్య పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి- చిలకలూరిపేట : పట్టణంలోని సుగాలీ కాలనీ ఉన్న సచివాలయంలో కిశోరబాలికల వికాసం వేసవి శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. సుగాలీ కాలనీ -1,-2, మార్కండేయ నగర్ పండరీపురం సెంటర్లకు చెందిన 11-18 ఏళ్ల బాలికలకు వివిధ అంశాలపై వివరించారు. ఆరోగ్యం, క్రీడల ప్రాధాన్యంతోపాటు ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎస్.సునీత, టి.రమ్య, ఎ.శరణ్య, డి.మాణిక్యాల దేవి పాల్గొన్నారు.

8 గంటల పనిని 10 గంటలకు పెంచడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

పక్షమో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఇప్పటికే పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని, ఇప్పుడు రాత్రిపూట పనిచేయటం చట్టబద్ధం చేస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని నిలదీశారు. కార్మిక చట్టాలలో చేసిన మార్పులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే కార్మికవర్గం పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. మధ్యతరగతి ఉద్యోగుల సమన్వయ కమిటి కన్వీనర్ వివికె సురేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాలలో రాష్ట్రప్రభుత్వం దుర్మార్గంగా మార్పులు చేసిందని విమర్శించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్అండ్‌టి సుబ్రమణ్యం కార్మికుల శ్రమను దోపిడీ చేసి లాభాలు గడించేందుకు పనిగంటలు పెంచాలని మాట్లాడుతున్నారని, దానిని నిజం చేస్తూ ప్రభుత్వం పనిగంటలు పెంచిందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని చెప్పారు. మార్పు చేసిన చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నాయకులు షేక్ అబ్దుల్ సలీం మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.రమణ మాట్లాడుతూ ఎలాంటి రక్షణ చర్యలూ చేపట్టకుండా మహిళలతో రాత్రిపూట పనిచేయించే విధంగా చట్టాల్లో మార్పులు చేయటం అన్యాయం అన్నారు. ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని, ఇప్పుడు రాత్రిపూట మహిళా కార్మికులతో పని చేయించటం అంటే వారికి మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేయటమేనని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు బి.సత్యనారాయణ, జి.శంకరరావు, షేక్ ఖాశీంవలి, షేక్ బాషా, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి ఇప్పుడైతే ఇళ్లు ఇచ్చేదిలేదు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఎన్ 8 రోడ్డు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయే వారి అభిప్రాయ సేకరణ చేపట్టారు. రోడ్డు ఎలైన్మెంట్‌ను, డ్రోన్ కెమెరాతో తీసిన వీడియోను సిఆర్‌డిఎ తహశీల్దార్ సునీల్ సభలో ప్రదర్శించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎన్ 8 రోడ్డు నిర్మాణంలో సుమారు 79 ఇళ్లను తొలగించాల్సి ఉంది. కొంతమంది రోడ్డు నిర్మాణ బాధితులు మాట్లాడుతూ ముందు రాజధానిలో రోడ్లు, ప్లాట్లు అభివృద్ధి చేసి అప్పుడు కొత్త రోడ్ల సంగతి చూడండని చెప్పారు. మరో 44 వేల ఎకరాలు రాజధాని నిర్మాణానికి అవసరం అంటున్నారు.. ఇవ్వన్నీ ఎప్పటికి జరుగుతాయో తెలియడం లేదు.. అని సందేహాలు వ్యక్తం చేశారు. పాత ఎలైన్మెంట్‌లో రోడ్డు నిర్మాణం కారణంగా శివాలయం, పోలేరమ్మ, ఆంజనేయస్వామి ఆలయం తొలగించాల్సి ఉంటుందని చెప్పడంతో దానిని వ్యతిరేకిస్తూ గతంలో తీర్మానం చేశారు. అదే విధంగా ఇప్పుడు ఇళ్ల తొలగింపుపై మరోసారి అభిప్రాయాల సేకరణకు సభ పెట్టామని అధికారులు చెప్పారు. బాధితులందరి ఇళ్లకు వెళ్లామని, వారు ఇళ్ల తొలగింపుపై ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు మాత్రమే సభ పెట్టామని అధికారులు చెప్పారు. దీంతో చెప్పిన విధంగా రాజధానిలో అభివృద్ధి పనులు పూర్తి చేశాక ఇళ్ల జోలికి రావాలని, అప్పటివరకు ఇళ్ల తొలగింపు ఊసే వద్దని బాధితులు తేల్చి చెప్పారు. ఇప్పటికిప్పుడు ఇళ్లను తొలగిస్తే రోడ్డు మీద ఉండాలా..? అని మండిపడ్డారు. రికార్డులో తాము చెప్పిందే రాసుకోవాలని అనడంలో అధికారులు చేసేదిలేక సభను ముగించారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam-530020.

Goverment Of India

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/1156/2019 **09-05-2023**
Union Bank of India(e-Andhra Bank), Hindu College Branch, Guntur District
Versus
M/s. Venkata Maruthi Cotton Traders & Others

To
(CD 1) M/s. Venkata Maruthi Cotton Traders, rep by its Proprietor G. Madhu Sudhakara Rao, 8-12-88, 7/3, Nehru Nagar, Guntur.
(CD 2) Sri Gandikota Gopi, S/o Chinna Malyadri, 8-12-88, 7/3, Nehru Nagar, Guntur.
(CD 3) Smt Gandikota Lakshmi Narasamma, W/o Chinna Malyadri, 8-12-88, 7/3, Nehru Nagar, Guntur.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/320/2018** an amount of **Rs.1,24,82,291.40 Ps.** (Rupees One Crore Twenty Four Lakhs Eighty Two Thousand Two Hundred Ninety One And Paisa Forty Only) along with pendentellite and future interest **@14.50% p.a.** with quarterly rests from **14/02/2018** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **27-06-2023 at 10.30 a.m** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
Given under my hand and the seal of the Tribunal, on this date: **09-05-2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer.

ఏడు కేసుల్లో దోషులకు శిక్షలు : ఎస్‌పి కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోర్టులో కేసులకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైన దశలోనే పర్యవేక్షణ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామని పల్నాడు జిల్లా ఎస్.పి కె. శ్రీనివాసరావు తెలిపారు. కోర్టు తీర్పుల ప్రకారం 7 కేసులలో ముద్దాయిలకు శిక్ష పడిన విషయంపై ఎస్.పి కె. శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గడచిన రెండు నెలల కాలవ్యవధిలో పల్నాడు జిల్లాకు సంబంధించి 7 కేసులలో ఉన్న ముద్దాయిలకు జీవిత ఖైదు, ఒక కేసులో మరణశిక్ష విధించడం జరిగిందన్నారు. నరసరావుపేట పట్టణంలో హత్య చేసిన కేసులో నిందితుడైన తన్నీరు అంకమ్మరావు ఎలియాస్ ముళ్ళపందికి మరణశిక్ష పడిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే నాగార్జునసాగర్ కు సంబంధించిన కేసులో నిందితులకు కఠిన కారాగార శిక్షలు పడినట్టు వెల్లడించారు. కోర్టులో కేసుల విచారణ జరుగుతున్న సమయంలో పోలీసులు సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టడం, వాదోపవాదాలు సమగ్రంగా పరిశీలన, వాటికి సంబంధించి మరుసటి వాయిదా పడిన సమయంలో ప్రణాళిక బద్ధంగా పని చేయటంతో పాటు న్యాయవ్యవస్థ కూడా ప్రతిస్పందించడంతో తీర్పులు రావడం జరిగిందని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా ఏడు కేసులలో 13 వ అదనపు జిల్లా జడ్జి సత్యశ్రీ ఆరు కేసులలో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పడం జరిగిందన్నారు. ఏడాది నుండి కోర్టులో ట్రైల్ ప్రక్రియ జరుగుతున్న సమయంలో పల్నాడు పోలీసు శాఖ తీసుకు సంబంధించిన పరిరక్షణ విధానాన్ని పటిష్టంగా ముందుకు తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అందువల్ల పోలీస్ అధికార సిబ్బంది భవిష్యత్తులో కూడా కోర్టు వ్యవహారాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఎస్.పి తెలిపారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 312/2022 మరియు అందలి ఐ.ఎ.నెం. 1517/2022లో

బిట్వీన్
కొమ్మనబోయిన పద్మ ...వాది
వర్సెస్
గువ్వల ధనలక్ష్మి మరియు వగైరాలు ... ప్రతివాదులు
(R2/D2- 2వ ప్రతివాది)
గువ్వల రామకృష్ణ, తండ్రి కోటేశ్వరరావు,
డోర్ నెం. 12-363, మారుతీనగర్,
చిలకలూరిపేట టౌన్ అండ్ మండలం, పల్నాడుజిల్లా.

పై తెలిపిన దావా యందు మీరు రెండవ ప్రతివాది అయివున్నారు. మరియు సదరు దావాలో వాది అయినటువంటి కొమ్మనబోయిన పద్మ I.A. No. 1517/2022 in O.S. No. 312/2022 సదరు పిటీషన్‌లో మరియు దావా నెం. 312/2022లో (D2/R2 - 2వ ప్రతివాది) అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా వాయిదా ది. 18-6-2025 అని తెలియచేయటమైనది. ది. 18-6-2025న నీవు స్వయంగా గానీ, మీ ప్లీడరు ద్వారా గానీ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, చిలకలూరిపేట వారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరు పడి నీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

వాయిదాతేది : 18-6-2025
స్థలం : చిలకలూరిపేట.
తేది : 06-06-2025

ఇట్లు
తెలికపల్లి హేమంత రామకుమార్,
తుపాకుల భాగ్యరాజ్,
అడ్వకేట్స్, చిలకలూరిపేట.
సెల్ : 9866154524.

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి 1వ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. 170/2023 in O.S. 1024/2022

Between :
Shaik Nazeer ... DHR
and
Nallamamidi Raghavendra Rao ... JDR

పై నెబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్ స్వాధీనంలో వున్న ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 21-6-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Tenali R. D. Duggirala Sub. D., Thummapudi Gram Panchayat, Thummapudi Village, D.No.165-4 2nd Block, Door No. 2-27, Assessment No. 102 an extent of 96.8 Sq. Yards house site and RCC Daba house therein bounded by:
East : Property of Shaik Silar
South : Property of Shaik Imamsha
Again East : Property of Shaik Imamsha
Again South : Property of Shaik Imamsha
West : Property of Nallamamidi Sambasiva Rao
North : Property of Nallamamidi Thirupathaih
Again West : Property of Nallamamidi Sambasiva Rao
Again North : Panchayat Bazaar

Within the above boundaries an extent of 96.8 Sq. Yards or 81.31 Sq. M. of house site and RCC Daba house of F96.8 Sq. Yards house site and RCC Daba house of Plinth area 550 Sq. Feet therein with all easement rights.

DHR Value : Rs. 7,00,000/-
Amina Value : Rs. 8,00,000/-
Sale Date : 21-6-2025,
Further HG : 27-6-2025

Note : Deposite of Title deed Dock No. 1625/2017 Dt. 5-7-2017 Executed by JDR Infavour of HDB Financial Services Ltd, Ganganamma Pet, Branch, Tenali.

సదరు తనఖాకు లోబడి వేలం పాట జరగవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
Bollimuntha Vijaya Kumar,
Advocate for DHR, Tenali.
Cell : 94408 53217

LOST OF PASSPORT

I, Pakanati Venkata Reddy S/o Venkateswara Reddy, R/D No 2-63-A,Santagudipadu Village, Rommpi cherla Mandal, Palnadu Dt, 522617 AP. have lost my original Passport bearing No.**E1538135** (26-03-2002 Issued and 25-03-2012 Expired), while travelling on two wheeler at Rompicherlab on 25-01-2025. If anybody found please Call : 7382900324.

LOST OF PASSPORT

I, Bikki Gopi Chand S/o Brahmaiah, R/o China Kodama gundla Village, Karempudi Mandal, Palnadu Dt, 522614 AP. have lost my original Passport bearing No. **C4751134** while travelling on two wheeler at Karempudi on 25-05-2025. If anybody found please Call ; 7381817373.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది.
ద.నెం 1282/1942 ది.30-05-1942

గుంటూరు జిల్లా, మంగళగిరి మున్సిపల్, నియర్ వెజిటేబుల్ మార్కెట్, డోర్ నెం 8-701 నివాసి అయిన రేఖా నరసింహ రావు గారి కుమారుడు అయిన రేఖా రామారావు గారి ద్వార సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ అయిన రేఖా రామారావు గారు మరియు వారి సోదరులు 1) రేఖా నాగమల్లేశ్వర రావు 2) రేఖా కోటేశ్వర రావు గార్లు కలిసి ఏకస్తులై ది. 08-04-2025 తేదిన S.R.O. మంగళగిరి నందు ఒక పార్టిషన్ దస్తావేజు రిజిస్టర్ చేసుకొనియున్నారు. సదరు పార్టిషన్ దస్తావేజు రిజిస్టర్ నెం 8613/2025 తేది.08-04-2025 న రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ కి గల లింకు డాక్యుమెంట్ నా క్లయింట్ యొక్క జేజమ్మ అయిన పాగొలు వెంకమ్మ (భర్త పాగొలు పానకాలు) గారు నా క్లయింట్ కి నాయనమ్మ గారైన రేఖా మహాలక్ష్మి గారి మరియు నా క్లయింట్ కి తండ్రి గారైన రేఖా నరసింహ రావు గార్ల పేరిటకు ది.16-03-1942 వ తేదిన ఒక సెటిల్మెంట్ దస్తావేజు వ్రాయించి మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో 1 వ పుస్తకము 274 వ వాల్యూం, 211 ల 212 పుటలలో ద.నెం 1282/1942 ది.30-05- 1942 వ తేదిన రిజిస్ట్రేషన్ అయినది.

నా క్లయింట్ ది.31-05-2025 వ తేదిన SRO పెదకాకాని రిజిస్ట్రేషన్ పని మీద పెదకాకాని వెళ్ళినారు. అక్కడ నుంచి జీరాక్స్ నిమిత్తం జీరాక్స్ సెంటర్ నకు వచ్చి చూడగా నా క్లయింట్ యొక్క బ్యాగ్ లోని లింకు ఒరిజినల్ డాక్యుమెంట్ ఫైల్ పెదకాకాని జీరాక్స్ షాపు వద్ద పోయినది. సదరు సర్వే నెం 244-1 లో చ.గ. 237 లు సంక్రమించి తదాది నుండి నేటి వరకు సదరు స్థిరాస్తిని నా క్లయింట్ మరియు వారి సోదరుల యొక్క సర్వసంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో నిర్వివాదము గా అనుభవించుచున్నారు. సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికినను దొరకలేదు. కావున సదరు లింకు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షమములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో వారి పై చట్ట రీత్యా తగు చర్యలకు మీరే బాధ్యులు అగుదురు.

బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
బుల్లా చందు, B.Tech, B.L.
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, **మంగళగిరి, గుంటూరు జిల్లా.**
తేది: 06-06-2025 **సెల్ : 9394076578**

In the Court of the Hon'ble Principal District Judge At Guntur
GWOP.No. 525/2025

Between:
Gottipati Siva Naga Deepthi ..Petitioner
And
Boppana Chandra Sekhar..Respondent

పై నెంబరు GWOP పిటీషనులో మైనర్సు కుమార్తెలైన గొట్టిపాటి నిత్య, గొట్టిపాటి గీతికలకు గార్డియనుగా పిటీషనరు అయిన గొట్టిపాటి శివనాగ దీప్తి గారు మైనర్సుకు చెందిన షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్ముటకు గాను పర్మిషన్ ఇప్పించవలసినదిగా దాఖలు చేసికొనియున్నారు. సదరు కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం ది. 30-06-2025 తేదీన ఉదయం.10-30 ని॥లకు వాయిదా వేసియున్నారు. సదరు కోర్టువారి పర్మిషను పొందుటలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున GWOP ను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. **షెడ్యూలు:**

Item No.1: Guntur District, Mangalagiri Sub-Registry, Mangalagiri Mandal, Chinakakani Gram Panchayat area, Chinakakani Village, house site of an undivided and unspecified 2/3rd share in an extent of 375.6 sq yards or 315.42 sq meters in R.S.No.236/2C, Plot No. 16, Door No. 1-44 is being bounded by: **East:** 33ft width Road, **South:** Plot No.17, sold to Devineni Bhaskara Rao, **West:** Plot No.15 belongs to Dhulipudi Satish Babu, **North:** 40ft width Road.

Item No.2: Guntur District, Mangalagiri Sub-Registry, Mangalagiri Mandal, Chinakakani Gram Panchayat area, Chinakakani Village, house site of an undivided and unspecified 2/3rd share in an extent of 289 sq yards or 242.76 sq meters in R.S.No.236/2C, Plot No. 17, Door No. 1-44 is being bounded by: **East:** 33ft width Road, **South:** Plot No. 18 belongs to Anne Venkatarao, **West:** Plot No.14 belongs to Dhulipudi Ramesh, **North:** Item No.1 i.e., Plot No. 16 sold by Kommareddy Venkata Ramarao. Total Item No.1 & 2 to an extent of 664.6 sq yards or 558.18 sq meters with all easement rights.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 30-06-2025
ఇట్లు
ముప్పా రాజశేఖర్, వజ్రాల రాజశేఖర్ రెడ్డి
పిటీషనరు తరుపు న్యాయవాదులు
విజయవాడ. సెల్: 9908887777

జంతు వధ నిషేధంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తెనాలి

మాట్లాడుతున్న చైర్ పర్సన్ రాధిక

బక్రీద్ సందర్భంగా జంతు వధ నిషేధంపై శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ బి శేషన్న అధ్యక్షతన మాంసం విక్రయ దారులతో సమావేశం నిర్వహించారు. మాంసం విక్రేతలకు జంతు నిషేధం పై అవగాహన కల్పించారు. చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ మాంసం విక్రేతలకు పలు సూచనలు చేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ కూడా సిబ్బందితోపాటు మాంసం విక్రేతలకు సూచనలు చేశారు. జంతువుల అనధికార రవాణా తగదని, జంతు వధ నిషేధం పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా పర్యవేక్షణ కు సిబ్బందిని కేటాయించారు.

పొలాలలో మోటారు వైర్లు చోరీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామానికి చెందిన పంట పొలాలలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పొలాల్లోని విద్యుత్ మోటార్ల వైర్ల దొంగతనానికి పాల్పడ్డారు. డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్కు తూర్పు వైపున ఉన్న పొలాలలో ఈ దొంగతనాలు జరిగాయి. ఆరుగురు రైతులకు చెందిన షెడ్లలో మోటారు వైర్లు కత్తిరించారు. వీటి విలువ దాదాపు పదివేల రూపాయలు వరకు ఉండవచ్చు. త్రీఫేస్ కలెక్షన్ ఉదయం 8 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పగటిపూట మాత్రమే సరఫరా ఉంటుంది దీనితో కరెంటు సరఫరా లేని రాత్రిపూట వైర్లు దొంగలించటం దొంగలకు సులువుగా మారినది. రైతులెవ్వరు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

చిలకలూరిపేట పురపాలకసంఘం
ఆర్.ఓ.సి. నెం. 149/2022/2 తేది: 06-06-2025

బహిరంగ వేలం నోటిసు

చిలకలూరిపేట పురపాలక సంఘమునకు సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ ప్రకాశం బిల్డింగ్ -2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం. 18, 19 మరియు 22, 25 (జనరల్ కేటగిరి), శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 15 (జనరల్ కేటగిరి), IDSMT-B BLOCK-1 (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ దక్షిణం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 1,3, 16, 18, మరియు 19 (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ ఉత్తరం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం. 2,7,9,10, 11, 12 మరియు 13 (జనరల్ కేటగిరి), శ్రీ వడ్డే నాగేశ్వరరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం. 1,3 మరియు 8 (జనరల్ కేటగిరి), శ్రీ సోమేపల్లి సాంబయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం.6 (D) (జనరల్ కేటగిరి) శ్రీ బింగి రామూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం. 7,8, మరియు 9 (SC కేటగిరి) 11 (ST కేటగిరి) 10 మరియు 12(జనరల్ కేటగిరి), లకు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున సదరు షాపురూములను స్వాధీనం చేసిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు లీజు హక్కు కల్పించుటకు గాను ది.12.06.2025 తేది అనగా గురువారం ఉదయం 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమిషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని షాపురూముల బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

గమనిక: మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

సం/- కమీషనర్,
చిలకలూరిపేట పురపాలకసంఘం

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ" ప్రొక్యూర్మెంటు టెండరు ప్రకటన

ఇ.టి. నెం 2,5,9,10,14 /2025-26 **తేది. 06-06-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి. నెం.2,5,9,10,14 /2025-26

మొత్తం పనుల సంఖ్య	-	12
అంచనాలు మొత్తం	-	3,99,73,000
పని వివరములు	-	రోడ్లు, కాలువలు, పైపులైన్లు మరియు ఇతర పనులు
టెండరు బిడ్లు కనపడు తేది	-	06-06-2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్లను వేయుటకు ఆఖరు తేది	-	13-06-2025 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్లను తెరచు తేది	-	13-06-2025 సా॥ 3.30 గం॥లకు

సం॥ సూపరింటెండింగ్ ఇంజినీర్,
నగరపాలక సంస్థ గుంటూరు

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date : 06-06-2025**

e-Procurement Notice

I. 1. Number of Works : 8 (6-recall and 2-New)
2. Estimate Contract Value : Rs. 6420181/-
3. Name of Work :- Supply of Electrical materials, valves and CID joints for maintenance of street lighting and water supply and laying of 110 mm dia HDPE pipe line in Chilakaluripet Municipality
4. Bid Document Down loading Starting Date : 07-06-2025 11.00 AM
5. Last date and time for receipt of Bids : 16-06-2025 4.00 PM
6. Openin Date and time : 16-06-2025 4.30 PM

I. 1. Number of Works : 13 (Re call) 2. Estimate Contract Value : Rs. 14872686/-
3. Name of Work :- Construction of CC drain, road and development of Burial grounds in Chilakaluripet
4. Bid Document Down loading Starting Date : 07-06-2025 11.00 AM
5. Last date and time for receipt of Bids : 21-06-2025 4.00 PM
6. Openin Date and time : 21-06-2025 4.30 PM

7. Name and address of the office : Sri. P.Srihari Babu, Commissioner
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in
స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట
Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

ఊర్మిళను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్

ఊర్మిళకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రతిభా పురస్కారానికి పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ ఒకేషనల్ జూనియర్ కాలేజీకి చెందిన గన్నెబోయిన ఊర్మిళ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ ఫిమేల్ నర్సింగ్ విభాగంలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఊర్మిళను ప్రిన్సిపాల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు అభినందించారు.

తేజస్వినిని అభినందిస్తున్న ఎంఈవో సురేష్ తదితరులు

'నారాయణ' విద్యార్థినికి ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనపర్చిన పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థిని ఎన్.విజయ శ్రీ సాయి తేజస్విని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్, నారాయణ స్కూల్ జిల్లా ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి పాల్గొని విద్యార్థిని తేజస్విని సత్కరించారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ నిమిత్తం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 24న పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా సీట్లకు ఎంపిక చేస్తామని తెలిపారు.

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరులోని మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ 7, 8, 9 వతరగతుల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేరీసూజన్ తెలిపారు. apms.aj cfss.in లేదా cse.ap.gov.in లేదా ap.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్నవారికి మోడల్ స్కూల్‌లో 24న పరీక్ష నిర్వహించి అర్హులైన వారిని జిల్లా కమిటీకి 25న నివేదిస్తామని, 26న వచ్చే జాబితా ఆధారంగా పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. గతంలో సాధారణ పద్ధతిలో దరఖాస్తు చేసుకునే వీలున్నా ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని తెలిపారు.

వ్యవసాయానికి వెనకడుగు

ఇంకా ఊపందుకోని దుక్కులు, ఇతర పనులు - కుదరని కౌలు ఒప్పందాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వ్యవసాయంలో చుట్టుముడుతున్న నష్టాలు రైతులను సాగంటనే భయపెడుతున్నాయి. గతంలో కౌలుకు పొలం తీసుకోవడానికి పోటీ పడ్డవారు ఇప్పుడు వెనకంజ వేస్తున్నారు. ప్రతిఏటా పొలాల్లో ఉండే కూలీల కళ నేడు కరువైంది. మండలంలో 13 వేల ఎకరాల సాగు భూమి ఉంది. సాధారణంగా పత్తి, మిర్చి అధికంగా సాగుచేస్తుంటారు. పంట దిగుబడి బాగా ఉంటే ధరలు లేకపోవడం, ధర ఉన్నప్పుడు దిగుబడులు పడిపోతుండడం వంటి అనుభవాలను గత ఐదేళ్లుగా రైతులు చవిచూశారు. ఇటీవల పొగాకు సాగు చేసిన రైతులు మరింత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. 500 ఎకరాల నుంచి 5 వేల ఎకరాలకు సాగు అనూహ్యంగా పెరగగా అదేరీతిలో పడిపోయిన ధరతో రైతులను నష్టాలు కమ్ముకున్నాయి. రైతుల వద్దున్న 50 వేలకుపైగా క్వింటాళ్ల పొగాకును కొనేవారు కరువయ్యారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో సాగు పనులు ఇంకా ఊపందుకోలేదు. చిలకలూరిపేట ప్రాంతంలో ప్రతిఏటా ఏప్రిల్, మే నెలల్లోనే రైతులు పొలాలను సాగుకు సిద్ధం చేస్తుంటారు. దుక్కులు, గెనాలు సిద్ధం చేసుకోవడం వంటి పనుల్లో నిమగ్నమవుతుంటారు. అయితే ఈ ఏడాది అక్కడక్కడా దుక్కులు మినహా పెద్దగా పనులేమీ సాగలేదు. రెండేళ్ల కిందట ఎకరా పొలం రూ.15 వేలుండగా రూ.20-25 వేలకూ తీసుకున్నవారున్నారు. గతేడాదైతే రూ.35 వేలకు కూడా కౌలు వెళ్లింది. ఇప్పుడు మాత్రం కౌలుకు పొలం అడగడం లేదని భూయజమానులు చెబుతున్నారు.

సగంలోనే ఆగిన దుక్కులు

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి - క్రోసూరు

పేదలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నీరుగారుస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు విమర్శించారు. మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను శుక్రవారం సందర్శించిన ఆయన కూలీలతో మాట్లాడి సమస్యలు తెసుకున్నారు. ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తోందని, కూలి సకాలంలో అందకుండా కూలీలకు అన్యాయం చేస్తోందని అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి 2025-26 ఆర్థిక సంవత్సరానికి పోల్చితే సుమారు రూ.25 వేల కోట్ల కేటాయింపులు తగ్గించారని తెలిపారు. పని చేసిన కూలీలకు వారంవారం కూలి అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి సరిగా ఇవ్వకపోతే పనులకు వచ్చేవారు తగ్గుతారనే కుట్ర ఇందులో దాగుందన్నారు. వేసవి అలవెన్స్, పలుగు, పారా, మజ్జిగ, తాగునీరు, తదితర అలవెన్స్‌లు కూడా ఎత్తేశారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ రక్షణ కోసం, కూలీల సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం చేసే ఆందోళనల్లో కూలీలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

కూలీలతో మాట్లాడుతున్న రవిబాబు



షేక్ అసిఫా, షేక్ రెహానా

ఎన్ఎంఎంఎస్ ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్)కు పెదకూరపాడు జెడ్‌పి పాఠశాల విద్యార్థినులు ఇద్దరు ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న షేక్ రెహానా, షేక్ అసిఫా ఎంపికయ్యారని, వీరు నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12 వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం నుండి స్కాలర్‌షిప్ పొందుతారని హెచ్ఎం కెవి రమణ తెలిపారు. ఆసిఫా చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్నట్లు, రాష్ట్రస్థాయి హాకీ జట్టుకు రెండుసార్లు ఎంపికైనట్లు తెలిపారు. స్కారల్‌షిప్‌నకు ఎంపికైనవారితోపాటు అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు జె.నరేష్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని మోడల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మేరీసూజన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమామహేశ్వరి, కుంభా అనూష, కిరణ్ కుమార్, పి.చరణ్‌తేజ ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు, పేరేంట్స్ కమిటీ అభినందించింది.

మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా 8 కేంద్రాల్లో కొనుగోలు చేస్తామని, ఇందుకు రూ.350 కోట్లు కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా ఇంకా అమలుకు నోచలేదని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట మండలాల్లో సుమారు ఆరేడు వేల ఎకరాల్లో బర్లీ పొగాకు సాగైందని, రైతుల్లో ఎక్కువ మంది సన్న, చిన్న కారు, కౌలురైతులేనని తెలిపారు. కంపెనీలు సకాలంలో కొనకపోవడం, ధరను గతేడాదికంటే సగానికిపైగా తగ్గించడం వల్ల రైతుల వద్దే పొగాకు ఉందని, దీన్ని నిల్వచేసుకునే సౌకర్యం లేక రోడ్లమీదనో, పొలాల్లో మండెలు వేసి పట్టాలు కప్పుతున్నారని పేర్కొన్నారు. ప్రతి వారానికి మండెలను తిరగవేసుకుంటూ ఆర్థిక భారం మోస్తున్నారని, వర్షాలతో మరింత నష్టపోతున్నారని తెలిపారు. అప్పులు తీర్చలేక, కుటుంబ జీవనం గడపలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపినా కొనుగోళ్లు నామమాత్రంగానే ఉన్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో రైతుల ఆందోళన నేపథ్యంలో కొనుగోళ్లకు ప్రభుత్వం అనుమతించిందని, రైతు సేవాకేంద్రాల ద్వారా పొగాకు రైతులకు ముఖ్యంగా కౌలురైతులకు పాస్‌లు ఇచ్చి త్వరితగతిన మార్కెట్ యార్డుల వద్ద కొనుగోలు చేయాలని, రవాణా ఖర్చులను ప్రభుత్వమే ఇవ్వాలని, కొన్న వెంటనే డబ్బులను రైతు ఖాతాల్లో వేయాలని కోరారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పల్నాడు జిల్లా పవర్

- రాష్ట్రస్థాయిలో 15 పతకాలు కైవసం
- ఇద్దరికి స్ట్రాంగ్‌మెన్ టైటిళ్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పల్నాడు జిల్లా క్రీడాకారులు 15 మెడల్స్ సాధించారు. ఒంగోలులోని డాక్టర్ పి.ఆనంద్ స్టేడియంలో 12వ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు మే 31 నుండి జూన్ 2 వ తేదీ వరకు జరిగాయి. పవర్ లిఫ్టింగ్-బెంచ్‌ప్రెస్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ మెన్, ఉమెన్ పోటీల్లో పల్నాడు జిల్లాకు చెందిన 8 మంది 10 బంగారు పతకాలు, 3 రజత పతకాలు, 2 కాంస్య పతకాలు మొత్తంగా 15 పతకాలను కైవసం చేసుకున్నారు.

జూనియర్ మెన్ టీమ్ ఛాంపియన్షిప్ మొదటి స్థానం, సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ 47 కిలోల విభాగంలో కె.పల్లవి రజత పతకం, 66 కిలోల విభాగంలో ఎం.వినయ్ వెంకటశివ రజత పతకం సాధించారు. జూనియర్ - సీనియర్ మెన్ విభాగం పవర్ లిఫ్టింగ్ 74 కిలోల విభాగంలో వెన్నాదేవికి చెందిన ఎన్.శరత్ రెండు బంగారు పతకాలు, 74 కిలోల విభాగంలో రమేష్ చౌదరి కాంస్య పతకం, 83 కిలోల విభాగంలో సత్తెనపల్లికి చెందిన పసుపులేటి వంశీకృష్ణ 3 బంగారు పతకాలు, ఒక రజత పతకం, 120 కిలోల విభాగంలో గుడిపూడికి చెందిన లింగిసెట్టి శివనాగేశ్వరరావు 4 బంగారు పతకాలు సాధించారు. సబ్ జూనియర్ మెన్ బెంచ్‌ప్రెస్ 53 కిలోల విభాగంలో కె.కార్తీక్ రజత పతకం, 74 కిలోల విభాగంలో షేక్ మొహిద్దిన్ బంగారు పతకం, ఎన్.శరత్, పసుపులేటి వంశీకృష్ణ రెండవ, మూడవ స్థానాల్లో రాష్ట్రస్థాయిలో జూనియర్ స్ట్రాంగ్‌మెన్ టైటిల్‌ను సంపాదించారు. పతకాలు సాధించిన వారిని పల్నాడు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి, అంతర్జాతీయ క్రీడాకారులైన పసుపులేటి సురేష్, పల్నాడు జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు జిమ్ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.సాంబశివరావు, కె.పవన్, ఎం.రాహూల్ గౌతమ్, జి.రమేష్, శాంతయ్య, పలువురు ప్రముఖులు అభినందించారు.

పతకాలు సాధించిన వారితో అసోసియేషన్ ప్రతినిధులు

దుగ్గిరాల మండలంలో కౌలు రైతులతో మాట్లాడుతున్న ఎం హరిబాబు

కుంచనపల్లిలో కౌలు రైతులతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఇవ్వాలని 11న ధర్నా

ప్రజాశక్తి - దుగ్గిరాల

అన్నదాత సుఖీభవ రూ.20వేలు ప్రతి కౌలు రైతులకు ఇవ్వాలని కోరుతూ జూన్ 11వ తేదీన మంగళగిరి వ్యవసాయ కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని చిలూవూరు గ్రామంలో కౌలు రైతులతో మాట్లాడారు. గతప్రభుత్వం భూ యజమాని సంతకంతో పెడినే కౌలు గుర్తింపు కార్డులు ఇస్తామని నిబంధన విధించిందని దానితో తక్కువమందికి కార్డులువచ్చాయని చెప్పారు. ఫలితంగా పంట రుణాలు, రైతుభరోసా,నష్ట పరిహారాలు, పంటల బీమా కౌలు రైతులకు దక్కలేదని చెప్పారు. కానీ ఆనాడు ప్రతిపక్షంలో ఉండి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం జనసేన కూటమి యజమాని సంతకం తొలగిస్తామని కౌలు రైతులకు కులాలు ఏమిటని విమర్శించారని అధికారులకు వచ్చిన తరువాత ఓసాయిదా చట్టం తీసుకొచ్చారని చెప్పారన్నారు. అమలు చేయలేదన్నారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కారంకోసం మంగళగిరి కమిషనర్ వద్ద జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేఆర్ కొండూరు, పెరుమూలి, దుగ్గిరాల గ్రామాల్లో ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కౌలు రైతు మండల అధ్యక్షుడు బి అమ్మిరెడ్డి, రైతులు కే ప్రభాకర్ రావు కే జ్యోతి టి శ్రీనివాసరావు సాంబశివరావు నీలాంబరం శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

నూటికి 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వాస్తవ సాగుదారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఆదుకోవాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో శుక్రవారం కౌలు రైతులను కలసి, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈనెల 11వ తేదీన మంగళగిరి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద కౌలు రైతుల సమస్యలపై జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కౌలు రైతులను ఆయన కోరారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కౌలు రైతులను గుర్తించి, పంట ఈ క్రాప్ చేసి, రుణాలు ఇస్తామని చెప్పి కౌలు రైతులను నమ్మించిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడుస్తున్న ఇప్పటికీ వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోగా, గత ప్రభుత్వం తీసుకువచ్చిన కౌలు దారుల చట్టాన్ని సవరణ చేసి, ఆదుకుంటామని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికల వాగ్దానంలో అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు రూ. 20,000 ఇస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు. వెంటనే కౌలుదారులను ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలను కౌలు రైతుల ఖాతాలో జమ చేసి, భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, కౌలు రైతులు కొండపల్లి పూర్ణచంద్రరావు, గంధం కొండయ్య, కే సాంబయ్య, పులివర్తి దిబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేవరకూ పోరాటం : సిపిఎం

9న పెదకాకాని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - పెదకాకాని

ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య కాలనీలోఎం వెంకటేశ్వరావు అధ్యక్షతన విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. 20 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న సుందరయ్య కాలనీ, స్వర్ణపూరి కాలనీ, శ్రీ లక్ష్మీ దుర్గ ఎస్టీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, వడ్డెర కాలనీ, జాన్ హస్పర్ తదితర కాలనీలలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని గ్రామంలో ఇండ్ల స్థలాలు లేని పేదలు 2000 మంది పైన ఉన్నారని వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు దశల వారి పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం సోమవారం ఉదయం పెదకాకాని తాహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బురదగుంట సాంబయ్య జి గోపి సుందరయ్య కాలనీవాసులు ఎం వెంకాయమ్మ షేక్ మస్తానమ్మ దోసర మల్లేశ్వరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నన్నపనేని శివాజీ

రాజధానిలో రైతుల ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధాని అమరావతిక పోలింగ్ లింగ్ ఇచ్చిన రైతులకు అభివద్ధి చేసి వెంటనే ఇవ్వాలని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. శుక్రవారం ఉండవల్లి సెంటర్ ప్రజాసంఘాల కార్యాలయంలో కే జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన రాజధాని రైతు సంఘము కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ రైతుల ప్లాట్ లకు బ్యాంకు రుణాలు ఇచ్చి ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం ప్రకటించిన పంటల మద్దతు ధరలు చాలా అన్యాయంగా ఉన్నాయని విమర్శించారు. మద్దతు ధరలపై కేంద్రం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు 50 శాతం బోనస్ కలిపి మద్దతు ధరలు ప్రకటించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ పంటలకు సట్ట బద్ధత కల్పించాలని కోరారు. చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరల కమిటీ ఏర్పాటు చేయలేదని, సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంతో సంప్రదింపులు చేయకుండానే మద్దతు ధరలు ప్రకటించటం అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక సాగు చేసే ధాన్యానికి ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి క్వింటాకు రూ.3135 పెంచాలని కోరారు. కోకో పత్తి పొగాకు పంటలకు ధరలు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రూ.20000 తక్షణమే రైతు ఖాతాలో జమ చేయాలన డిమాండ్ చేశారు. కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా కార్డులు ఇవ్వాలని కోరారు.కౌలు రైతుల సమస్యలపై ఈ నెల 11న మంగళగిరి ఆటోనగర్ సిసిఎల్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికిరైతుల భూములను బలవంతంగా తీసుకోరాదనీ చెప్పారు. సి ఆర్ డి ఏ గ్రామాలలో బహుళ అంతస్తులు భవనాలకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు రైతులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు పి వీరాస్వామి, భకిరెడ్డి, ఎస్ కే ఎర్ర పేరు, ఈ రామారావు, గాంధీ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు

గత 40 రోజులుగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకూ జరిగిన వేసవి విజ్ఞాన తరగతులలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. గ్రంథాలయాలను విద్యార్థులు విరివిగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వేసవి శిక్షణ తరగతులలో స్టోరీ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, డ్రామా, స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్ పెయింటింగ్, పేపర్‌క్రాఫ్ట్, చెస్, క్యారమ్స్, క్విజ్ మొదలుగునవి నేర్పించి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కన్న విద్యాసంస్థల అధినేత కన్న మాస్టార్, గుల్లపల్లి సుబ్బారావు వి.వి.ప్రసాద్‌లింగం, కేవీ రమణ, సూజాత, కె.ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులతో గ్రంథాలయసంస్థ సెక్రెటరీ, కన్న మాస్టర్

కేన్సర్‌పై రేపు అవగాహన సభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో ఈనెల 8న ఉదయం 11 గంటలకు క్యాన్సర్‌పై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోగ్య సభలో క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ టి.మహతి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కావున ఆరోగ్యాభిలాషులు అందరూ ఈ సభలో పాల్గొనాలని కోరారు.

పూర్తి సదుపాయాలతో వసతి గృహాలు

వర్సిటీలో పనులు పరిశీలించిన రిజిస్ట్రార్

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాలుర, బాలికల, పరిశోధకుల వసతి గృహాలలో పలు అభివృద్ధి పనులు వేగవంతముగా కొనసాగుతున్నాయి. వేసవి సెలవుల అనంతరం పున: ప్రారంభం నాటికి పూర్తి సదుపాయాలు అందుబాటులోకి తీసుకు రావడానికి వర్సిటీ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన వివిధ మరమ్మతు పనులను చేపడుతున్నారని వర్సిటీ అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం వర్సిటీ పరిధిలోని అన్ని వసతి గృహాలను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ఇంజనీరింగ్ విభాగం, వసతి గృహాల వార్డెన్లు సందర్శించి, మరమ్మతు పనులను పరివేక్షించారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రతతో వసతి గృహాల సముదాయాలు ఉంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల సౌకర్యార్థం అన్ని వసతి గృహాలలో వాషింగ్ మెషిన్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో బాలుర వసతి గృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య మల్లికార్జున్, లేడీస్ హాస్టల్ చీఫ్ గార్డెన్ ఆచార్య మాధవి, ఎలక్ట్రికల్ డి ఈ ఎన్ వెంకటేశ్వరరావు, వాటర్ వర్క్స్ డి ఈ కే సుబ్బారావు, వివిధ శాఖలకు చెందిన ఏఈలు డి. సతీష్ కుమార్ , ఐ సాయిరాం, సిహెచ్ ధనుంజయ్, అడిషనల్ వార్డెన్లు డాక్టర్ గోపికష్ణ, డాక్టర్ చంద్రమౌళి, డిప్యూటీ వార్డెన్లు డాక్టర్ ఎన్. బాబు, డాక్టర్ కే. శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

185వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశ క్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ కంపెనీ కార్మికుల తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 185 వ రోజుకి చేరుకున్నాయి. దీక్షలో నాగేశ్వరరావు, గురవయ్య, కే అంజయ్య, ఏం పిచ్చయ్య, చారమ్మ కూర్చున్నారు.దీక్ష లను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, బి సూర్యప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు దుర్గారావు మాట్లాడుతూ ఎంతో పట్టుదల తోటి ఎసిసి కార్మికులు పోరాడుతున్నందుకు సిఐటియుగా మీకు అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ పోరాటాన్ని మన సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పట్టుదలగా ఎసిసి కార్మికుల ఐక్యంగా పోరాట పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుపాకులనాగేశ్వరరావు, ఎం గురవయ్య, ఎస్కే భాషా, మాణిక్య రావు, యేహోషువ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం రికార్డు : చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన గడిచిన ఏడాదికాలంలో ప్రజా సమస్యల పరిష్కారంలో సరికొత్త రికార్డు సాధించామన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రెవెన్యూ సదస్సులు, వారంవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాలే అందుకు నిదర్శనం అన్నారు. మంత్రి లోకేష్ స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ప్రజా దర్బార్ అయితే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఎంతో దూరం తగ్గించిందని హర్షం వ్యక్తం చేశారు . వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వినతులు స్వీకరించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తక్షణచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తక్షణ స్పందన, సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్‌ను ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం పేదలది, ప్రజాప్రతినిధులు ఉన్నది వారి సాధకబాధకాలు వినేందుకు, తీర్చేందుకు అనే విశ్వాసం కలిగించడంలో ఈ కార్యక్రమం ఎంతో విజయవంతమైందన్నారు. ప్రభుత్వ పథ కాలు సమర్థంగా అందించేందుకు, క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందులు నేరుగా తెలుసుకోవడానికి కూడా దీనితో అవకాశం ఏర్పడిందని హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం చీఫ్‌విప్ కార్యాలయం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సమస్యలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న చీఫ్ విఫ్ జి.వి.ఆంజనేయులు

అచ్చెన్నాయుడుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కలిశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, పశు సంవర్ధక పాడిపరిశ్రమల శాఖ మంత్రి అచ్చెన్నాయుడులను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం కలిశారు. సత్తెనపల్లి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రాయితీ పై రైతులకు వ్యవసాయ పనిముట్లు రైతులకు అందించాలని అచ్చెన్నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పలు కీలక అంశాలపై మంత్రులతో చర్చించారు.

ఘనంగా రామానాయుడు జయంతి

ప్రజాశక్తి - వినుకొండ

నిర్మాత, స్టార్ ప్రొడ్యూసర్, మూవీ మొఘల్ డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు జయంత్రి శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "విక్టరీ వెంకటేష్, రాణా బాబు" ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సభ్యుడు శివకుమార్ ఆధ్వర్యంలో వినుకొండ వెంకటేష్ అభిమానులచే గుంటూరులోని "మానవతా సేవా సమితి" వృద్ధాశ్రమం వృద్ధులకు, అనాధలకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం "విక్టరీ వెంకటేష్" వీరాభిమాని నరసరావుపేటకు చెందిన, సయ్యద్ మస్తాన్ వలి అనారోగ్యంతో ఉన్న కారణంగా 'ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్' టీం ద్వారా సేకరించిన 45 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో కోరుకొండ శ్రీనివాస్, జి.శివయ్య, రఘు, జే.ఎస్.కే. దాదాసాహెబ్, పి.శంకర్, ఎం.సుధీర్, శ్రీరామ్ వెంకటకృష్ణ, జి.వెంకీరెడ్డి, సయ్యద్ మస్తాన్ వలి, ఎస్.కె అబ్దుల్ రహీం, పి కరిముల్లా ఖాన్, పి. బాజీఖాన్, పి. కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

మస్తాన్ వలికి ఆర్థిక సాయం చేస్తున్న సభ్యులు

వీధి కుక్కలను పట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

వీధి కుక్కల పట్టివేత..

ప్రజాశక్తి - వినుకొండ

వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కార్యక్రమన్ని 5వ విడత ఏ.బి.సి (యాంటీ బర్త్ కంట్రోల్) శుక్రవారం చేపట్టారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఇప్పటి వరకు పట్టుకున్న 155 కుక్కలను స్నేహ వెల్ఫేర్ సోసైటీ వారి పర్యవేక్షణలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ నందు కుక్కలకు యాంటీ ర్యాబిస్ వాక్సిన్‌తో పాటు, (ఏ బి సి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కొరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ మేస్త్రిలు సాగర్, లక్ష్మయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు దావీదు, రాంబాబు పాల్గొన్నారు.

జంతువధ చేస్తే చర్యలు

ప్రజాశక్తి - క్రోసూరు

బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలో ఎక్కడా ఆవులను, దూడలను వధించరాదని క్రోసూరు మండల ఎస్సై రవిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వధించ రాదని, నిబంధనలను ఉల్లంఘిస్తే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బక్రీద్ పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికే పల్లెనిద్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మౌలిక వసతులు కల్పనకు పల్లెనిద్ర కార్యక్రమాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. రొంపిచర్ల మండలం వీరవట్నం గ్రామంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పల్లెనిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ దంపతులకు టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శిలు పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్‌ల ఆధ్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి చేపట్టాల్సిన అభివీద్ధి పనులు గురించి గ్రామ నాయకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ సిహెచ్ఎల్. కాంతారావు రచ్చబండను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను చేస్తున్న కృషికి టిడిపి నాయకులు కార్యకర్తలు అన్ని విధాలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చల్లా సుబ్బారావు, పులుకూరి జగ్గయ్య, మహిళలు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

యోగాతో ఆరోగ్యకర జీవనశైలి : కమిషనర్ వేణుబాబు

యోగా క్లాసులలో పాల్గొన్న కమిషనర్, మహిళలు

ప్రజాశక్తి - మాచర్ల

యోగాతో ఆరోగ్యకర జీవనశైలి ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న యోగా క్లాసులను ఉద్దేశించి కమీషనర్ వేణుబాబు మాట్లాడుతూ యోగా వలన మన శారీరక, మానసిక ఆరోగ్యంపై అనేక విధాలుగా ప్రయోజనం ఉంటుందన్నారు. ఒత్తిడిని తగ్గించి మానసిక ప్రశాంతతకు సహాయపడుతుందని, మంచి నిద్ర, దీర్ఘకాలిక నొప్పులను ఉపశమనం కలిగిస్తుందన్నారు. రామకృష్ణాసేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత యోగా క్లాసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక పెద్ద చెరువు యోగాంధ్ర వీధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యోగా శిక్షణ ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటరమణ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ యోగ సాధన వల్ల మానసిక ఒత్తిడి తొలగడంతో పాటు శారీర రుగ్మతలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట తహశీల్దార్ కె.వేణుగోపాలరావు, యోగ శిక్షకులు 200 మందికి పైగా అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పేట అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం : షేక్ రఫాని

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం పురపాలక సంఘంలో పారిశుధ్యం, తాగునీటి విషయంలో చాలా కట్టు దిట్టంగా వ్యవహరించారన్నారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిని తొలగిం చాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇవ్వడం ప్రశంసనీయమని చైర్మన్ అన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు...

నూతన రోడ్లు మరియు రోడ్ల మరమ్మత్తుల కోసం రూ. 2 కోట్లు, అలాగే బీపీఎల్ స్కీమ్ కింద రూ. 4 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్తిపాటి పుల్లారావు తీసుకొచ్చారని చైర్మన్ తెలిపారు. టెండర్లు పిలిచిన పనులన్నీ ఈ కౌన్సిల్‌లోనే పూర్త య్యే విధంగా చూడాలని కోరామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్‌లైన్‌తో శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత ప్రత్తిపాటి పుల్లారావుకే దక్కుతుందన్నారు. 100 పడకల ఆసుపత్రిని తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ లక్ష్మీ తిరుమల, జంగా సుజాత, పార్టీలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు సీనియర్ సిటిజన్లతో యోగాంధ్ర : కలెక్టర్ పి.అరుణ్ బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల పట్టణాలలో సీనియర్ సిటిజన్లతో ఆదివారం ప్రత్యేక యోగ నిర్వహిస్తున్నట జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. వృద్ధుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం యోగాంధ్ర కార్యక్ర మంపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 9న గ్రామాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో యోగాంధ్ర ర్యాలీలు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో యోగా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

పశంసాపత్రాలతో విద్యార్థులు

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-ఈపూరు

మే 28 నుండి విద్యార్థులకు ఈపూరు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసినట్లు గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు తెలిపారు. వేసవి సమయంలో విద్యార్థులకు అనేక అంశాలలో విజ్ఞానం పెంపొందించేలా కథలు చెప్పడం, రాయడం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రం అందజేసినట్లు గంటా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు డి.సుబ్రహ్మణ్య ప్రసాద్ పాల్గొన్నారు.

అనధికార జంతు వధశాలలు నిషేదం

ప్రజాశక్తి - మాచర్ల :

జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు శనివారం బక్రీద్ సందర్భంగా మాచర్ల పట్టణంలో అనధికార జంతు వధశాలలను నిషేదించడమైనదని మున్సిపల్ కమీషనర్ డి.వేణుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారికంగా దున్నలు, ఆవులు, గేదెలు, ఒంటెలు, గొర్రెలు, మేకలు, పొటేళ్ళు, కోళ్ళు వధింపు, తరలింపు నిషేదించినట్లు తెలిపారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని వేణుబాబు హెచ్చరించారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మలేరియా అంతం మనతోనే

ప్రజాశక్తి - క్రోసూరు

మలేరియా అంతం మనతోనే కావాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం అనంతవరంలో జాతీయ మలేరియా వ్యతిరేక ప్రదర్శన, మలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ మలేరియా వస్తే తీవ్రమైన జ్వరం, చలి, వణుకు, వాంతులు, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. రెండు మూడు రోజులకి మించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులు సమీపంలోని ఆరోగ్య కార్యకర్తను గాని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ను గానీ ఆశా కార్యకర్తను గాని సంప్రదించాలన్నారు. దోమల నివారణతో మలేరియా ను నివారించవచ్చు అన్నారు దోమల నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కూలర్ల లోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలో నీళ్లు నిలవ ఉంటే ఆ నీటిలో దోమలు వఅద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో విద్యార్థులతో సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి, మంగళగిరిలో వేసవి తరగతుల ముగింపులో పాల్గొన్న విద్యార్థులు, తెనాలిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

మంచి పుస్తకం విద్యార్థుల మేధో శక్తిని పెంచుతుంది

ప్రజాశక్తి - పెదకాకాని

పుస్తక పఠనం విద్యార్థుల మేధో శక్తిని పెంచుతుంది అని పెదకాకాని సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి అన్నారు. పెదకాకాని గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ స్వరూపారాణి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడుతూ ఈ 40 రోజుల శిక్షణలో నేర్చుకున్న విద్యాంశాలు స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యాజిక్ క్లాస్, మ్యాథమెటిక్స్, సైన్స్ మొదలగు సోషల్, తెలుగు పద్య గద్య వివిధ అంశాలు విద్యార్థులు తమ జీవిత కాలంలో గుర్తుపెట్టుకోవాలని, ఈ అంశాలు మీ భవిష్యత్తులో ఉపయోగపడతాయని తెలిపారు. అనం తరం వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వేముల విజయ్ కుమార్, రిసోర్స్ పర్సన్ హనీ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి ఎన్.ఆరోగ్యం అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త నన్నపనేని నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయమును ఉపయోగించుకుని వేసవి సెలవల్లో ఇటు వంటి కార్యక్రమాలు పెట్టడం వలన విద్యార్థులు సెల్ ఫోన్‌లకు, టీవీలకు దూరంగా ఉండి విజ్ఞానంను సంపాదించుకోవచ్చు అని అన్నారు. డీఎస్కే శర్మ మాట్లాడుతూ మన గ్రంథాలయంలో అనేక రకములైన పుస్తకాలు ఉన్నాయి వాటిని ప్రతిఒక్క విద్యార్థి చదివ్వినాన్ని సంపాదించుకోవాలి అన్నారు. అనంతరం పోటీల్లో గెలుపు పొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ పి.కృష్ణ, ఎస్.కె.అబ్దుల్‌గఫూర్, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కథలు చెప్పటం, కథలు రాయటం, పుస్తక పఠనం, చిత్రలేఖనం, ఇంగ్లీష్ గ్రామర్, చెస్, క్యారమ్స్ వంటి కృత్యాలలో శిక్షణ ఇచ్చి పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు లైబ్రేరియన్ కె.పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్ విద్యార్థులకు పాటలు నేర్పించారని, లక్కరాజు లక్ష్మణరావు నీతి కథలు, పద్యాలు నేర్పించారని చెప్పారు. బహుమతి ప్రధానోత్సవంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొల్లిముంత కృష్ణ, ఎస్.లావణ్యసుధ, కె.పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్‌క్యాంపు) శుక్రవారంతో ముగిసింది. ఏప్రియల్ 28 నుంచి ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరాలలో విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాల సమీక్ష, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, పప్పెట్ మేకింగ్, చెస్, క్యారమ్స్, క్విజ్, జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలను నేర్పించారు. శిబిరం ముగింపు కార్యక్రమానికి గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.హెచ్. రాంబాబు, ఉపాధ్యాయులు ప్రకాశరావు హాజరయ్యారు. ప్రతి ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించే 'చదవడం - మా కిష్టం' కార్యక్రమానికి విద్యార్థులు తప్పని సరిగ్గా రావాలని గ్రంథాలయాధికారి టి.గిరిధర్ కుమార్ కోరారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అతిథులను సన్మానించారు.

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండ శాఖ గ్రంథాలయం, మహిళా బాలల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిం చారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, చెస్ క్యారమ్స్‌లో శిక్షణ ఇచ్చారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు శుక్రవారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రంగారావు గ్రంథాలయ అధికారి జి.శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరి, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



తుళ్లూరులో బహుమతులు అందజేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రాంబాబు

తాడికొండలో వేసవి శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

గ్రామస్తులతో మాట్లాడుతున్న డిపిఓ నాగ సాయి కుమార్

స్వచ్ఛ గ్రామానికి సహకరించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్వచ్ఛ గ్రామంకి ప్రతి ఒక్కరూ సహకరించ లని డిపిఓ నాగసాయి కుమార్ అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మల పాలెం గ్రామంలో డిపిఓ నాగ సాయి కుమార్‌తో పాటు పెద నందిపాడు మండలం, వట్టి చెరుకూరు మండలం, గుంటూరు రూరల్ మండలల్లో పని చేసే పంచాయతీ కార్యదర్శులతో పాటు ఆయన పర్యటించారు. రచ్చ బండ వద్ద గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామన్ని స్వచ్ఛంగా ఉంచుకుందాం దానికి ప్రతి ఒక్కరు సహకరించాలి, చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకూడదు క్లాప్ మిత్రులకు మాత్రమే అది తడి చెత్త అయితే ఒక డబ్బాలో పొడి చెత్త అయితే ఒక డబ్బాలో వేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులతో పాటు గ్రామస్తుల సహకారం కూడా కావాలన్నారు.తుమ్మల పాలెం గ్రామ జిల్లాకే ఒక మోడల్ ఎల్ టి సి సెంటర్ గా ఉంది కాబట్టి తుమ్మల పాలెం గ్రామం పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మన అందరిపై ఉందని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గుంటూరు రూరల్ డిప్యూటీ ఎం పి డి ఓ శ్రీనివాసరావు,నాలుగు మండలాల పంచాయతీ కార్యదర్శులు, డిపిఆర్‌సిలు, అర్‌పిలు నిరంజన్, అనురాధ, పంచాయతీ కార్యదర్శి ఖాజా వలి,సచివాలయ సిబ్బంది క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

'అసైన్డ్' సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంత అసైన్డ్ రైతుల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ చెప్పారు. తుళ్లూరులోని సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రీవెన్స్ డేలో అసైన్డ్ భూములు, రిటర్నబుల్ ప్లాట్లు, వీధిపోటుల సమస్యల గురించి రైతులు అర్జీలను అదనపు కమీషనర్ కు అందజేశారు. అసైన్డ్ భూముల రైతులు ఇచ్చిన అర్జీలపై ప్రభుత్వ ఆదేశానుసారం ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ చెప్పారు.ప్లాట్లకు వీధిపోటుల సమస్యపై ఇచ్చిన అర్జీలను సిఆర్‌డిఎ ప్లానింగ్ విభాగం అధికారులకు పంపించి పరిష్కరిస్తామని చెప్పారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన కొన్ని అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కరించడం జరిగిందని చెప్పారు.మిగిలినవాటిని పరిష్కరించాలని, అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు,ఇతర అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అర్జీలను పరిశీలిస్తున్న సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

గ్రీవెన్స్ డేలో 23 అర్జీలు..

సామాజిక సంక్షేమం 1, కార్యాలయ నిర్వహణ పై 1,ప్లానింగ్ విభాగంకు 3 అర్జీలు అధికారులకు అందాయి.గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.సాయి శ్రీనివాస నాయక్, ఎం శేషిరెడ్డి, కెఎస్ భాగ్యరేఖ,పి పద్మావతి, ఎజి చిన్ని కృష్ణ, కె.స్వర్ణమేరీ, జి.భీమారావు, సిఆర్‌డిఎడిసిడివో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిపిఐ నేత చండ్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

భూ పోరాట యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, మానవతావాది సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు 111వ జయంతి శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, గాలిగోపురం వద్ద గల చండ్ర రాజేశ్వరరావు విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ విగ్రహానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు నివాళులర్పించారు. చిన్ని పిచ్చియ్య విగ్రహానికి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. ఈ జయంతి కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజక వర్గం కార్యదర్శి సత్యనారాయణ, బత్తూరి మోహనరావు, గండికోట దుర్గారావు తదితరుల పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మట్టి ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో మండేపూడి పౌలేస్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలను ట్రస్ట్ చైర్మన్ ఉయ్యూరు ఫణీంద్ర రెడ్డి, నరేంద్ర రెడ్డి పౌలేస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బొమ్మ కిషోర్‌రెడ్డి, కంఠం బుల్లిరెడ్డి, తాడి బోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎఎన్ఎం మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు పీహెచ్‌సి సబ్ సెంటర్లో ఏఎన్ఎంగా పనిచేస్తున్న బంటుపల్లి వెంకట పద్మజా (40) గురువారం మరణించింది. ఆమె కొంతకాలం అనారోగ్యంతో బాధ పడుతున్నట్టు తెలిసింది ఆమె మృతి పట్ల దుగ్గిరాల పి.హెచ్.సి. డాక్టర్లు అబ్దుల్ రెహన్, ఇందిరా మరియు పీహెచ్సీ సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాలలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

మండల కేంద్రం దుగ్గిరాలలోని రోడ్లకు మహర్దశ పట్టినది. మంగళగిరి ఎమ్మెల్యే మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. స్థానిక రథం బజారు రోడ్డుకు అనుసంధానంగా ఉన్న రోడ్డు నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. చినుకు పడితే తటకాన్ని తలపించే ఈ రోడ్డు నిర్మాణం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వేణుగోపాల స్వామి ఆలయ ప్రతిష్ట

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని మహానాడు సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ ప్రతిష్ట మహొత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, భారత యాదవ సంఘం చైర్మన్ లాక్ వెంగళరావు యాదవ్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గన్నారు. అనంతరం సాయంత్రం గ్రామోత్సవం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ దేవాలయ కమిటీ అభివృద్ధికి సహకరించిన, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

తాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలి

ఇంజినీరింగ్ సిబ్బంది, అధికారులకు కమిషనర్ ఆదేశాలు

విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎఇ సరెండర్, ఇద్దరు సిబ్బంది తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

రిజర్వాయర్‌లో రిజస్టర్లు పరిశీలిస్తున్న కమిషనర్

తాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం బిఆర్ స్టేడియం రిజర్వాయర్‌ని ఆకస్మికంగా తనిఖీచేసి, అనధికారికంగా తాగునీటిని ట్యాంకర్ల ద్వారా తరలించడం గమనించి, గతంలో హెచ్చరించినా పర్యవేక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఏఈ రవి కిరణ్‌ని సరెండర్ చేయాలని, రిజర్వాయర్ సిబ్బంది శేషయ్య, నాగరాజులను విధుల నుండి తొలగించాలని ఎస్ఈని ఆదేశించారు. అనధికార నీటి తరలింపుపై అందిన ఫిర్యాదు మేరకు కమిషనర్ శుక్రవారం బిఆర్ స్టేడియం రిజర్వాయర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్యాంకర్ల వివరాలు నమోదు రిజిస్టర్‌ని పరిశీలించి, రిజిస్టర్‌లో వివరాలకు, నీటిని తరలిస్తున్న ట్యాంకర్ల వివరాలకు వ్యత్యాసం ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే రిజర్వాయర్‌లో అనధికార నీటి తరలింపుపై గతంలో కూడా అందిన ఫిర్యాదుల మేరకు విధుల్లో సక్రమంగా ఉండాలని హెచ్చరించినా పని తీరు మార్చుకోని ఏఈని తన మాత శాఖకు సరెండర్ చేయాలని, సిబ్బందిని అప్కాస్ నుండి పూర్తిగా తొలగించాలని ఎస్ఈని ఆదేశించారు. అనంతరం అడవి తక్కెళ్లపాడు టిడ్కో గహసముదాయాన్ని పరిశీలించి, త్రాగునీటి సరఫరాపై గత పర్యటనలో ఇచ్చిన ఆదేశాను పాటించని ఇంజినీరింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం సదరు ప్రాంతానికి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గడ్డిపాడు ఇన్నర్ రింగ్ రోడ్‌లో ఆర్‌ఓబి మంజూరు అయినందున, పనులు ప్రారంభమైతే ప్రత్యామ్నాయంగా వెనిగండ్ల, ఆటోనగర్ రోడ్లను పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాంప్రసాద్, షేక్ మీరావలి, డిఈఈలు నాగభూషణం, రమేష్ బాబు, ఎస్ఎస్‌లు సోమశేఖర్, ఎన్విఎస్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-గుంటూరు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారావు

గుంటూరులో జులై 23, 24వ తేదీల్లో జరిగే ఎపి భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర 8వ మహాసభల విజయవంతానికి ఆహ్వాన సంఘాన్ని నగరంలోని ప్రముఖులతో ఏర్పాటు చేసినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు తెలిపారు. శుక్రవారం పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహ్వాన సంఘం ఛైర్మన్‌గా నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, వైస్ ఛైర్మన్‌గా నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ పెరవలి నాగ వంశీ, చీఫ్ ప్యాట్రన్స్‌గా ప్రముఖ ఆర్కిటెక్ కె.ఎస్.కుమార్, కోయ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా దండా లక్ష్మీనారాయణ, అలాగే నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖులతో కమిటీని ఏర్పాటు చేసిన తెలియజేశారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల్ని పట్టించుకోలేదని, ఉపాధి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో చెప్పిందన్నారు. కానీ ఏడాది గడుస్తున్నా పునరుద్ధరించలేదన్నారు. సంక్షేమ బోర్డు నిధుల్ని దారి మళ్లించటంలో రెండు ప్రభుత్వాలు ఒకటేనన్నారు. రాబోయే మహాసభలలో ఈ విషయాన్నే ప్రధానంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామని చెప్పారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టవచ్చన్నారు. కానీ ప్రభుత్వాలు ఆవిధంగా చర్యలు తీసుకోకపోవటం సరికాదన్నారు. మహాసభల విజయవంతానికి జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రమణరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నరసింహారావు, కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి సుందరబాబు, అనసూయ నగర నాయకులు ఎస్.కె.ఖసీంవలి, దీవెనరావు, టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేజీ ప్లాస్టిక్‌తో గాంధీపార్కులోకి ప్రవేశం

ప్రజాశక్తి-గుంటూరు

వెండింగ్ మెషిన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

నగరంలో ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా రూ.20కే నాణ్యమైన గుడ్డ సంచులను అందించేలా ప్రత్యేకంగా వెండింగ్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. అలాగే ప్రజలు తమ ఇళ్లల్లో ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలను 1కేజీ ఇస్తే గాంధీ పార్క్‌లోకి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని చెప్పారు. నగర ప్రజలు వినియోగించుకోవాలని, క్లీన్ గుంటూరు సాధనకు సహకరించాలని కోరారు. శుక్రవారం కమిషనర్ గాంధీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన గుడ్డ సంచుల వెండింగ్ మెషిన్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ పాయింట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రజారోగ్యానికి భంగం కలిగించేలా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నియంత్రణకు ప్రణాళికాబద్దంగా కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా ప్రజలకు ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే మెషిన్లను ప్రస్తుతం గాంధీ పార్క్ దగ్గర, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర ఏర్పాటు చేశామని, త్వరలో మరిన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. సదరు మెషిన్లలో రెండు రూ.10 నోట్లుగానీ, కాయిన్స్ గానీ, నాలుగు రూ.5 కాయిన్స్ వేస్తే సంచులు వస్తాయని తెలిపారు. అలాగే సంచులపై వ్యాపార సంస్థలు ప్రకటనలు ఇస్తే, రూ.10కే సంచులు అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు గాంధీ పార్క్ దగ్గర ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. నగర ప్రజలు సదరు సౌకర్యాలను అందిపుచ్చుకొని, గుంటూరు నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దుకోవడానికి ముందుకు రావాలని కోరారు.

మంత్రి లోకేష్ ను కలిసి కీర్తిచక్ర అవార్డు గ్రహీత

ప్రజాశ క్తి - తాడేపల్లి

దేశంలోనే ప్రతిష్టాత్మక కీర్తిచక్ర అవార్డు పొందిన ఆర్మీ మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు కుటుంబ సభ్యులతో ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మల్లా రాంగోపాల్ నాయుడు మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ, 56వ బెటాలియన్, రాష్ట్రీయ రైఫిల్స్ మేజర్ గా పనిచేస్తున్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్ లోని నియంత్రణ రేఖ వద్ద దేశం కోసం ప్రాణాలకు తెగించి నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో పాటు తోటి సైనికులను రక్షించారు. దీంతో మేజర్ రాంగోపాల్ నాయుడును ఈ ఏడాది మే 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శౌర్య పురస్కారమైన కీర్తి చక్రతో సత్కరించారు. ఈ అవార్డుకు ఎంపికైన మొట్టమొదటి తెలుగు వ్యక్తిగా రాంగోపాల్ నాయుడు నిలిచారు. దేశం కోసం అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించి కీర్తి చక్ర అవార్డు పొందిన రాంగోపాల్ నాయుడును ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. దేశంతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేట 3/9లోని ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో ఈనెల 8న ఉచిత కంటి, ఇతర సమస్యలకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హిందూ ఫార్మసీ ఫార్మసీ కాలేజి చైర్మన్ జూపూడి రంగరాజు తెలిపారు. శుక్రవారం అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో వైద్యశిబిరానికి సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో కంటి మచ్చల క్షీణత, ఆప్టెక్ న్యూరోపతి, నీటికాసులు, దగ్గర, దూర దష్టిలోపం పొడి కన్నులు, కండ్ల కళకలు చికిత్సలతో పాటు కీళ్లవాతం, వెన్నుముక సంబంధిత జ్ఞాపకశక్తి, వెన్ను నరాల, ఉబ్బిన నరాలకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇతర వివరాల కోసం 7034020977, 7034020877 నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఫార్మసీ కాలేజి కార్యదర్శి డాక్టర్ మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సీతారామయ్య, హైందవ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు టి.శివశంకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు


ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న జూపూడి రంగరాజు

సాంఘిక సంక్షేమ శాఖ డిడిగా చెన్నయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ డి.మధుసూధనరావు బదిలీ అయ్యారు. ఈమేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి యు.చెన్నయ్యను జిల్లా డిప్యూటీ డైరక్టర్‌గా నియమిస్తూ సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. మధుసూదనరావు సుధీర్ఘకాలం పాటు జిల్లాలో పనిచేయడం వల్ల సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనకు శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ డైరక్టర్‌గా బదిలీ చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

నేడు, రేపు అన్న క్యాంటిన్ల మూసివేత

ప్రజాశక్తి-గుంటూరు

బక్రీద్, ఆదివారం వరుసుగా రెండ్రోజులు సెలవు కావటంతో నేడు, రేపు అన్న క్యాంటిన్లకు ఆహారం అందిస్తున్న అక్షయపాత్ర సెంట్రల్ వంటశాలను శుభ్ర పరచడం, సర్వీసింగ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను మూసివేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి సోమవారం క్యాంటీన్లు యధావిధిగా అందుబాటులో ఉంటాయని అక్షయ పాత్ర ప్రతినిధులు తెలిపారన్నారు. కావున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానం

ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనేక డివిజన్లలో శానిటేషన్ నిర్వహణ చాలా అధ్వానంగా ఉందని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల అర్జీలు స్వీకరించి,వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశాలు జారీ చేశారు. శ్రీలక్ష్మి నగర్, ఉద్యోగ నగర్ లో సీసీ డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని, గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉద్యోగ నగర్ కాలనీ వెల్ఫర్ అండ్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు మాధవికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న రజక వత్తిదారుల కోసం శుభకార్యాలు చేసుకోవటానికి "కమ్యూనిటీ హాల్" నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఆర్. యం. పి మరియు పిఎంపీ వైద్యులను హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 46ను పునరుద్ధరించవలసిందిగా కోరారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని మాధవి హామీనిచ్చారు.తొలుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గల్లా మాధవి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిటి అకాడమీకి చెందిన విద్యార్థులకు గళ్ళా మాధవి "బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు" అందించారు.